ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 26.02.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ, భారత్ వేగంగా వృద్ధి చెందుతోందని ప్రపంచ నిపుణులు నమ్మకంతో ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. కిసాన్ క్రెడిట్ కార్డ్ కింద ఇప్పటివరకూ 10 లక్షల కోట్ల రూపాయలకు పైగా రుణాలు రైతులకు అందించామని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.
3. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా ఈరోజు మహా శివరాత్రి పండుగ సందర్భంగా ముగియనుంది.
4. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్‌లో భాగంగా ఈ రోజు లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంలో ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్తాన్ తో తలపడుతుంది.

-------------------------

**PM - ASSAM**

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ , భారత్ వేగంగా వృద్ధి చెందుతోందని ప్రపంచ నిపుణులు నమ్మకంతో ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న గౌహతిలో జరిగిన అడ్వాంటేజ్ అస్సాం 2.0 పెట్టుబడి మౌలిక సదుపాయాల సదస్సు ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ.... ఈశాన్య ప్రాంతంలో కనెక్టివిటీ,

మౌలిక సదుపాయాల మెరుగుదల స్థానిక సరఫరా సప్లై చైన్ ను బలోపేతం చేయడంపై తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు. అస్సాం ప్రభుత్వం వ్యాపార అనుకూల వాతావరణాన్ని కూడా సృష్టించిందని, పరిశ్రమలకు అత్యుత్తమ విధానాలను సిద్ధం చేసిందని నరేంద్ర మోదీ అన్నారు. అస్సాం 2030 నాటికి 1.5 బిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మారాలని లక్ష్యంగా పెట్టుకుందని ప్రధానమంత్రి తెలిపారు.

**-------------- బైట్ మోదీ --------**

**NEWSONAIR**

-----------------------

**KISAN CREDIT CARD**

కిసాన్ క్రెడిట్ కార్డ్ కింద ఇప్పటివరకూ 10 లక్షల కోట్ల రూపాయలకు పైగా రుణాలు రైతులకు అందించామని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో ఏడు కోట్ల 72 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని ఆ శాఖ పేర్కొంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ అనేది రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ ఉత్పాదకాలు కొనుగోలు చేయడానికి సకాలంలో, సరసమైన క్రెడిట్‌ను అందించే బ్యాంకింగ్ ఉత్పత్తి. ఏడాదికి 7 శాతం వడ్డీ రేటుతో మూడు లక్షల వరకు KCC ద్వారా స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను అందించడానికి ప్రభుత్వం బ్యాంకులకు 1.5 శాతం వడ్డీ రాయితీని అందజేస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు 3 శాతం అదనపు తక్షణ తిరిగి చెల్లింపు ప్రోత్సాహకం అందిస్తున్నామని, ఇది రైతులకు వడ్డీ రేటును 4 శాతానికి తగ్గించగలదని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

----------------------

**EVE TELANGANA-TUNNEL**

తెలంగాణలోని శ్రీశైలం SLBC సొరంగంలో చిక్కుకుపోయిన 8 మందిని రక్షించడానికి ఆర్మీ, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సింగరేణి కాలిరీస్ చేపడుతున్న సహాయ చర్యలకు నీరు, పూడిక మట్టి కారణంగా ఆటంకం ఏర్పడిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 200 మీటర్ల పొడవునా 15-20 అడుగుల ఎత్తులో నీరు, పూడిక మట్టి ఉందని, చిక్కుకుపోయిన వారిని చేరుకోవడానికి అన్ని వైపుల నుండి ప్రవేశం లేదని తెలిపారు. సొరంగం ఇప్పటికీ అస్థిరంగా ఉందని, ఏదైనా చేయాలంటే ఒకటి రెండు రోజులు వేచి ఉండటమే మంచిదని కొందరు నిపుణులు అనుమానం వ్యక్తం చేశారని కూడా మంత్రి పేర్కొన్నారు.

**NSD**

----------------------

**AMIT SHAH- TN VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న రాత్రి తమిళనాడులోని కోయంబత్తూరు చేరుకున్నారు. అమిత్ షా కు కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్, రాష్ట్ర బీజేపీ నేతలు ఘనస్వాగతం పలికారు. కోయంబత్తూరులో అమిత్ షా ఈరోజు బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. రాత్రి కోయంబత్తూరు సమీపంలోని ISHA సెంటర్‌లో జరిగే శివరాత్రి వేడుకల్లో కూడా పాల్గొంటారు.

**NSD**

-----------------------

**HM- SEED REVIEW MEETING**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిన్న న్యూఢిల్లీలో భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్ (BBSSL) కు చెందిన సంప్రదాయ, తీపి విత్తనాలపై జరిగిన సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.... సాంప్రదాయ విత్తనాలను సంరక్షించడానికి, ప్రోత్సహించడానికి BBSSL నిరంతర ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ నుంచి, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కొన్ని ఎంపిక చేసిన సాంప్రదాయ విత్తనాలను సేంద్రీయ పద్ధతిలో ఉత్పత్తి చేసి, వాటిని మార్కెట్‌లో విస్తృతంగా అందుబాటులో ఉండేలా చూడాలని అమిత్ షా ఆదేశించారు.

**NSD**

-----------------------

**MAHA KUMBH**

మహా శివరాత్రి పండుగ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా ఈరోజు ముగియనుంది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం, ఇతర ఘాట్‌లలో ఈ ఉదయం నుండి భక్తులు పవిత్ర స్నానాలు చేస్తున్నారు. జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళాను ఇప్పటివరకు 64 కోట్లకు పైగా మంది భక్తులు సందర్శించారు. మహాకుంభ్ నగర్ వద్ద వివిధ ఘాట్‌లలో రద్దీగా ఉన్న జనాలను పర్యవేక్షిస్తూ భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు. రైల్వే స్టేషన్లు, రోడ్లు, నగరంలోని ఎంట్రీ పాయింట్ల వద్ద నిత్యం భక్తుల రద్దీ నెలకొనడంతో అధికారులు కుంభమేళా ప్రాంతంలో "నో వెహికల్ జోన్"ని అమలు చేశారు.

**NSD**

----------------------

**VAISHNAW - RAILWAY STATION**

మహా శివరాత్రి సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. మహా శివరాత్రి సందర్భంగా రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రయాణికులందరూ టిక్కెట్లు తీసుకునేందుకు స్టేషన్ వెలుపల హోల్డింగ్ ఏరియా ఏర్పాటు చేశామని మంత్రి చెప్పారు.

**-------------బైట్ అశ్విని వైష్ణవ్-----------**

ఈ సందర్భంగా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు, ప్రయాగ్‌రాజ్‌కు ఇప్పటికే రెండు ప్రత్యేక రైళ్లు బయలుదేరాయని కూడా మంత్రి తెలిపారు.

**NSD**

----------------------

**RAILWAY - MAHASHIVRATRI**

కుంభమేళకు వెళ్లే భక్తుల కోసం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ నుండి 350కి పైగా రైళ్లను నడపడానికి రైల్వే సిద్ధంగా ఉందని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. మహా శివరాత్రి పవిత్ర స్నానాల తర్వాత అదనపు రైళ్లను నడపడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆ శాఖ పేర్కొంది. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, బెంగాల్ సహా వివిధ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో యాత్రికులు త్రివేణి సంగమంలో పవిత్ర

స్నానాలు ఆచరించడానికి ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------

**CRICKET - ICC CHAMPIONS TROPHY**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ పురుషుల క్రికెట్‌లో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంలో గ్రూప్-బిలో ఇంగ్లండ్ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడుతుంది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు ఆ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ లో ఓడిపోయిన జట్టు టోర్నమెంట్ నుంచి ఎలిమినేట్ అవుతుండటంతో ఈ మ్యాచ్ కీలకం కానుంది. ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్థాన్‌లు తొలి మ్యాచ్‌ల్లో ఓడిపోయి గ్రూప్ బిలో పాయింట్లు లేకుండా అట్టడుగున నిలిచాయి. ఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్ ఐదు వికెట్ల తేడాతో ఓడిపోగా, ఆఫ్ఘనిస్థాన్ 107 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోయింది.

అంతకుముందు రాత్రి ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా మధ్య రావల్పిండిలో జరగాల్సిన మ్యాచ్ ఒక్క బంతి కూడా వేయకుండానే వర్షం కారణంగా రద్దయింది. రెండు జట్లకు ఒక్కో పాయింట్ లభించడంతో మొత్తం మూడు పాయింట్లకు చేరుకున్నాయి. అయితే అత్యధిక నెట్ రన్ రేట్ కారణంగా దక్షిణాఫ్రికా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

**NSD**

-----------------------

**MANDAVIYA EPFO**

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఓ) లో కొత్తగా చేరిన అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్లతో కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయా నిన్న సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాండవీయ EPFO కు చెందిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ నేషనల్ అకాడమీ ఆఫ్ సోషల్ సెక్యూరిటీ కొత్త లోగోను కూడా ఆవిష్కరించారు. కొత్తగా నియమితులైన కమిషనర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేంద్ర మంత్రి వారి కృషి, పట్టుదలను కొనియాడారు. ఈ లక్షణాలే వారిని ముందుకు నడిపించాయని, వాటిని అలాగే కొనసాగించాలని మంత్రి ఉద్ఘాటించారు.

**NSD**

------------------------

**PIYSUH GOYAL- MUMBAI**

ప్రపంచంలోని మొదటి పది నౌకాశ్రయాలలో వధావన్ ఒకటిగా నిలుస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ముంబైలో పోర్ట్స్, షిప్పింగ్ & లాజిస్టిక్స్: వికసిత్ భారత్ కోసం సుస్థిర లాజిస్టిక్స్ పై జరిగిన 12వ ద్వైవార్షిక అంతర్జాతీయ సదస్సులో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రసంగించారు. ఈ సందర్భంగా గత పదేళ్లలో పోర్టు సామర్థ్యాన్ని రెట్టింపు చేశామని మంత్రి పేర్కొన్నారు. ఓడరేవుల రంగంలో గణనీయమైన కొత్త పెట్టుబడులను ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. ప్రపంచ వాణిజ్య సంక్షోభాల మధ్య మన దేశం ఒయాసిస్‌గా నిలుస్తుందని, దేశం అభివృద్ధి చెందుతూ ప్రపంచానికి గొప్ప మేలు చేయడానికి దోహదం చేస్తుందని ఆశిస్తున్నట్లు మంత్రి అన్నారు.

**NSD**

----------------------

**PM - ASSAM**

Prime Minister Narendra Modi said that even amidst an atmosphere of global uncertainty all experts across the world are certain about India's fast growth. Addressing the inaugural session of the Advantage Assam 2.0 Investment and Infrastructure Summit in Guwahati this afternoon, Prime Miniser Modi said that the faith on India's growth is because of its large youth population who are getting skilled at a very fast pace and leading innovations. The Prime Minister informed that his government is working on improvement of connectivity, infrastructure and also strengthing the local supply chains in the North-East region. Prime Minister Modi said that, Assam Government also created an environment of ease of doing business and prepared best ever policies for industries and has set a target of becoming a 1.5 billion economy by 2030. Later in the day, Addressing the session on 'Advancing Semiconductor Horizons in Assam for Viksit Bharat,' Union Minister of Information & Broadcasting Ashwini Vaishnaw said that Assam will be the growth engine of India as the government is working on the ground for the development of this area. He also announced that a state-of-the-art IT hub will be developed on the Railway Station land in Guwahati. The Union Minister informed that the Centre has sanctioned two new Amrit Bharat trains, one train coach manufacturing unit at the BTR area, and one train engine rebuilding unit at Lumding.

**SHUKLA MP-I**
**26.02.2025**
**KISAN CREDIT CARD**

A total of over ten lakh crore rupees in loans has been given under the Kisan Credit Card, benefitting seven crore 72 lakh farmers. The Kisan Credit Card (KCC) is a banking product that provides farmers with timely and affordable credit for purchasing agricultural inputs such as seeds, fertilizers, and pesticides. The Union Finance Ministry said the government provides an interest subvention of 1.5 percent to banks for providing short-

term agricultural loans through KCC up to three lakh at a concessional interest rate of 7 percent per annum. The Ministry also stated that an additional Prompt Repayment Incentive of 3 percent is provided to farmers on timely repayment of loans, which effectively reduces the rate of interest to 4 percent for farmers. It added that the amount under operative Kisan Credit Card accounts has more than doubled from 4.26 lakh crore rupees in 2014 to over ten lakh crore rupees in December 2024.

**CB/DIPENDRA/0431**

**SHUKLA MP-I**
**26.02.2024**

**MAHA KUMBH**

The Maha Kumbh Mela 2025 will conclude today in Prayagraj on the occasion of Maha Shivratri festival. Pilgrims from across the country have been taking holy dip at Sangam and other ghats in Prayagraj since early this morning. The Maha Kumbh Mela, which began on January 13, has drawn over 64 crore visitors so far over six weeks, making it the largest gathering of humanity in the world. Mahashivratri marks the divine union of Lord Shiva and Goddess Parvati and holds profound significance in the context of the Kumbh Mela.

Security personnel remained on high alert, closely monitoring the swelling crowds at Mahakumbh Nagar and the various ghats. Railway stations, roads, and entry points to the city witnessed a constant influx of devotees. Authorities have enforced a "no vehicle zone" in the mela area and Prayagraj besides implementing strict crowd control measures and logistical support to facilitate a seamless culmination of Maha Kumbh 2025.

**Various Sources/0412**

**SHUKLA MP-I**
**26.02.2025**

**VAISHNAW - RAILWAY STATION**

Union Railway Minister Ashwini Vaishnaw inspected the New Delhi Railway Station yesterday, ahead of Maha Shivratri today. Talking to

reporters, Mr Vaishnaw said, special arrangements have been made at the Railway Station for Maha Shivratri. He said, a holding area has been set up outside the station where all passengers can come to collect their tickets. The Minister said, after obtaining the ticket, the passengers will enter the platform in an organised manner. Mr Vaishnaw said, special trains are also being operated and two special trains have already departed for Prayagraj. He added that additional trains will be run as needed based on the requirements.

(**Byte - Ashwini Vaishnaw**)

https://x.com/PTI_News/status/1894430164265963735

**CB/DIPENDRA/0344**

**SHUKLA MP-I 26.02.2025**

**RAILWAY - MAHASHIVRATRI**

Railway is set to operate more than 350 trains from Prayagraj, Uttar Pradesh for the Mahakumbh devotees on the occasion of Maha Shivaratri today. The Railways Ministry said, special arrangements have been made to run additional trains after the Maha Shivaratri Snan, and extra rakes have been stationed near Prayagraj for use. It said, a large number of pilgrims from various states, including Uttar Pradesh, Bihar, Madhya Pradesh, Jharkhand, Bengal, and others have gathered in Prayagraj to bathe at the Sangam. The entire railway operation is being closely monitored by Railway Minister Ashwini Vaishnaw and the Chairman of the Railway Board, Satish Kumar. The Ministry said, medical facilities were also available at various stations.

**CB/DIPENDRA/0340**

**GAURAV:HC EP-I**

**25.02.2025**

**PIYSUH GOYAL- MUMBAI**

Union Minister for Commerce and Industry Piyush Goyal today said that Vadhavan is going to be one of the world's top ten ports. Addressing the 12th Biennial International Conference on Ports, Shipping & Logistics: Sustainable Logistics for Viksit Bharat in Mumbai, Union Minister Piyush Goyal said that we have doubled our port capacity in the last ten years. Stating that the government is looking at significant new investments in

the port sector, the Union Minister said that the development of ports has brought down the turnaround time of ships in the last few years. The Union Minister further said that India stands out as an oasis amidst the global trade turmoil, hoping the country would continue to grow and contribute towards the greater good of the world. He pointed out the maritime trade and logistics sector as the backbone for a Viksit Bharat.
<><>

**PRARTHANA,**

**MUMBAI, MAIL, 2052 HRS**

**SJA NP-I 25.02.2025**

**MANDAVIYA EPFO**

Union Minister Dr Mansukh Mandaviya today interacted with newly inducted Assistant Provident Fund Commissioners of Employees Provident Fund Organisation (EPFO). During the event, Dr Mandaviya also unveiled the new Logo of Pandit Deendayal Upadhyaya National Academy of Social Security of EPFO. Addressing the newly appointed commissioners, the Union Minister commended their hard work and perseverance, emphasizing that these qualities had led them to this milestone and should be upheld throughout their careers. He also highlighted the key attributes of success- commitment, dedication, integrity, creativity, and adherence to strong values and ethos.

**BHANU/2307 HRS**

**SHUKLA MP-II 26.02.2025**

**CRICKET- ICC CHAMPIONS TROPHY**

In the ICC Men's Champions Trophy cricket, England will face Afghanistan in a crucial Group B encounter at the Gaddafi Stadium in Lahore, Pakistan, this afternoon. The match is scheduled to begin at 2:30 PM IST. The highly anticipated clash is a do-or-die contest, as the losing team will be eliminated from the tournament. Both, England and Afghanistan lost their opening matches and sit at the bottom of Group B without any points. England suffered a five-wicket loss to Australia, while Afghanistan was comprehensively beaten by South Africa by 107 runs.

Earlier last night, the match between Australia and South Africa in Rawalpindi was abandoned without a ball being bowled due to continuous rain. Both teams were awarded one point each, bringing their total to three points. However, South Africa leads the points table due to a superior net run rate.

**VISHNU/NET/0447**

**SHUKLA MP-I 26.02.2025**

**AMIT SHAH - TN VISIT**

Union Home Minister Amit Shah arrived in Coimbatore, Tamil Nadu last night. He was welcomed by Union Minister of State Dr. L. Murugan and other BJP leaders of the state. Mr Shah will inaugurate the BJP office in Coimbatore today. He will also participate in the Shivaratri celebrations at ISHA Centre near Coimbatore tonight.

CB/**JOY/CHENNAI/MAIL/0423**

**SHUKLA MP-I**

**26.02.2025**

**HM- SEED REVIEW MEETING**

Union Home and Cooperation Minister Amit Shah chaired a review meeting regarding traditional and sweet seeds of the Bharatiya Beej Sahkari Samiti Limited (BBSSL) in New Delhi yesterday. During the meeting, Mr. Shah said, BBSSL is making continuous efforts to conserve and promote traditional seeds. He also directed to ensure organic production of some selected traditional seeds from different regions of the country and their wide availability in the market from Kharif-2025.

In the meeting, Mr. Shah emphasized on preparing a comprehensive database of all traditional seeds of fruits, vegetables and food grains across the country and implementing a comprehensive action plan for their conservation and promotion.

**CB/RAHISUDDIEN/0418**

**SHUKLA::JAIRAJ MP-I**

**26.02.2024**

**TELANGANA - TUNNEL**

In Telangana, 11 agencies besides camera-mounted drones capable

of flying in tight spaces, sonar, and portable camera robots are among the devices deployed at the Srisailam Left Bank Canal (SLBC) tunnel in Nagarkurnool district. Deputy Chief Minister Bhatti Mallu Vikramarka informed that the state government will not give up until the eight men trapped inside are found. A portion of the tunnel collapsed, trapping the eight persons inside the tunnel and rescue teams have managed to cover a large part of the tunnel up to 13.79 km of the 13.85 km and facing severe challenges due to a mix of water and slush at the collapse site.

The Deputy Chief Minister visited the spot yesterday and after a review meeting with rescue teams said, they will not spare any effort to locate the eight persons. He said numerous experts from across the country are already at the site and the government is in touch with international experts who have experience in this kind of situation. Irrigation Minister N Uttam Kumar Reddy informed that 11 national and state agencies are now engaged in the operation. These include the Indian Army, Navy, Marcos Commandos, National Disaster Response Force, State Disaster Response Force, Geological Survey of India and the National Geophysical Research Institute (NGRI) besides private agencies like Navayuga and L&T tunnel.

**M S LAKSHMI/HYDERABAD/MAIL/0646**